## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 155 | volume: 1, Issue:155 | శుక్రవారం 02 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నిరాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించినట్లు సీఎం పేర్కొన్నారు. ఈ భేటీ సౌహార్దపూర్వక వాతావరణంలో కొనసాగిందని అధికార వర్గాలు వెల్లడించాయి.

## సిరిసిల్ల అపారెల్ పార్క్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**- నేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం...**
**- సంక్రాంతిలోపు వర్కర్ టు ఓనర్ లబ్ధిదారులు ప్రకటించాలి...**

**సిరిసిల్ల:**కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సిరిసిల్లలోని నేత కార్మికులకు తీవ్ర




అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.నితమ ప్రభుత్వ హయాంలో అపారెల్ పార్క్‌కు రెండు పరిశ్రమలు తీసుకువచ్చామని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని కేటీఆర్ విమర్శించారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే ఈ అపారెల్ పార్క్‌ను తాము ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.నిసంక్రాంతి లోపు వర్కర్ టు ఓనర్ పథకం లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే 10 వేల మందితో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. తమ ప్రభుత్వం ఉన్న సమయంలో నేత కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్ల వ్యయంతో అపారెల్ పార్క్‌ను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.నికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అపారెల్ పార్క్ అభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ చూపలేదని, కార్మికుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. నేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికిలి కట్టుబడి ఉన్నాం : సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 1**(మనవార్త) జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

## స్టీల్ దిగుమతులపై భారత్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** స్టీల్ ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ కీలక ఆర్థిక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి, ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక స్టీల్ ఉత్పత్తులపై దిగుమతి సుంకం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా నిర్ణయం ప్రకారం చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు రకాల చౌక స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం దిగుమతి సుంకం విధించారు. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులపై కూడా ఈ పన్ను వర్తించనుంది.అయితే కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య రంగంలో చర్చనీయాంశంగా మారింది.నికేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ దిగుమతి సుంకాలు మూడేళ్ల పాటు అమలులో ఉంటాయి. తొలి ఏడాది స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. దశలవారీగా సుంకాలను తగ్గించే విధంగా ఈ విధానాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు.నిస్టీల్ దిగుమతులు ఇటీవల భారీగా పెరగడం వల్ల దేశీయ పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డీజీటీఆర్) కేంద్రానికి నివేదించింది. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకాలు విధించాలని డీజీటీఆర్ సిఫార్సు చేయగా, ఆ సిఫార్సుల ఆధారంగానే కేంద్ర ఆర్థిక శాఖ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో దేశీయ ఉక్కు పరిశ్రమకు ఊరట లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఫరీదాబాద్‌లో కదిలే వ్యాన్‌లో సామూహిక అత్యాచారం



**ఫరీదాబాద్:** హర్యానాలోని ఫరీదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న వ్యాన్‌లో 28 ఏళ్ల యువతిపై ఇద్దరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘాతుకం జరగగా, మంగళవారం తెల్లవారుజామున ఆమెను వాహనం నుంచి బయటకు తోసేశారు.నిపోలీసుల కథనం ప్రకారం, బాధిత మహిళ సోమవారం రాత్రి ఇంటికి వెళ్లేందుకు వాహనం కోసం వేచి చూస్తుండగా ఓ వ్యాన్ ఆమె వద్ద ఆగింది. ఇంటి దగ్గర దింపుతామని నమ్మించి ఇద్దరు యువకులు ఆమెను వాహనంలోకి ఎక్కించుకున్నారు. అనంతరం వ్యాన్‌ను గుర్గావ్ రోడ్డువైపు మళ్లించి, సుమారు రెండున్నర గంటల పాటు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలు ఎంత వేడుకున్నా వినిపించుకోకుండా బెదిరింపులకు దిగినట్లు పోలీసులు తెలిపారు.నిమంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఎస్‌జీఎమ్ నగర్‌లోని రాజా చౌక్ సమీపంలో కదులుతున్న వ్యాన్ నుంచి ఆమెను బయటకు తోసేశారు. దీంతో ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావంతో ఉన్న బాధితురాలు తన సోదరికి సమాచారం ఇవ్వగా, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమె ముఖానికి 10 నుంచి 12 కుట్లు వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ, తీవ్ర మానసిక షాక్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.నిబాధితురాలికి వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారని, భర్తతో విభేదాల కారణంగా కొంతకాలంగా వేరుగా ఉంటోందని పోలీసులు తెలిపారు. ఘటనకు ముందు రోజు రాత్రి తల్లితో గొడవపడి స్నేహితురాలి ఇంటికి వెళ్తున్నట్లు ఆమె సోదరికి సమాచారం ఇచ్చినట్లు వెల్లడైంది.నిబాధితురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, నేరానికి ఉపయోగించిన వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలు పూర్తిగా కోలుకున్న తర్వాత ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## టోంక్ జిల్లాలో భారీ పేలుడు పదార్థాల స్వాధీనం



**అమరావతి:** రాజస్థాన్‌లోని రాజస్థాన్ రాష్ట్రం టోంక్ జిల్లాలో పోలీసులు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. యూరియా ఎరువుల సంచుల్లో దాచి ఉంచిన సుమారు 150 కిలోల అక్రమ అమ్మోనియం నైట్రేట్‌ను గుర్తించారు. దీనితో పాటు దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్లు (సుమారు 1,100 మీటర్లు) కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.నినిఘా వర్గాల సమాచారం మేరకు బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న ఒక కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. ఆ వాహనంలో యూరియా సంచులుగా చూపిస్తూ పేలుడు పదార్థాలను తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితులు ఈ అక్రమ పేలుడు పదార్థాలను బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డారని పోలీసులు వెల్లడించారు.నిఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వా అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి సేకరించారన్నది, వాటిని ఏ ప్రయోజనం కోసం వినియోగించాలనుకున్నారన్న అంశాలపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ఈ స్వాధీనం ద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ 'ఆపరేషన్ సర్ద్ హవా' ప్రారంభం



**న్యూఢిల్లీ:**భారత సరిహద్దు భద్రతా దళం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ గణతంత్ర దినోత్సవానికి ముందు సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ 'ఆపరేషన్ సర్ద్ హవా'ను ప్రారంభించింది. జమ్ముకాశ్మీర్, రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రతి ఏడాది చేపట్టే శీతాకాల భద్రతా కసరత్తును ఈసారి మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు.నిఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం శీతాకాలంలో దట్టమైన పొగమంచు, తక్కువ దృశ్యమానత ఉన్న పరిస్థితుల్లో జరిగే చొరబాటు యత్నాలను అడ్డుకోవడం. జనవరి 2026 నుంచి గణతంత్ర దినోత్సవం వరకు ఈ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.నిసరిహద్దు భద్రతను బలోపేతం చేసేందుకు ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నారు. థర్మల్ ఇమేజింగ్ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, గగనతల నిఘా డ్రోన్లతో ఇరవై నాలుగు గంటల పర్యవేక్షణ కొనసాగుతోంది. సరిహద్దు నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఆధునిక నిఘా వ్యవస్థలను మోహరించారు.నిప్రత్యేక దళాలుగా దుర్గా వాహిని బృందాలు, డ్రోన్ కమాండోలు రంగంలోకి దిగారు. రాజస్థాన్‌లోని థార్ ఎడారి ప్రాంతాల్లో ఒంటెలపై గస్తీ నిర్వహిస్తూ సరిహద్దులను పర్యవేక్షిస్తున్నారు. వివిధ భద్రతా సంస్థలతో సమన్వయంతో తక్షణ సమాచార మార్పిడిని చేపట్టి, ఎలాంటి ముప్పు ఎదురైనా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేసినట్లు బీఎస్ఎఫ్ అధికారులు వెల్లడించారు.ని'ఆపరేషన్ సర్ద్ హవా' ద్వారా సరిహద్దుల్లో అప్రమత్తత మరింత పెరుగుతుందని, దేశ భద్రతకు ఇది కీలక అడుగుగా మారుతుందని భద్రతా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ప్రజల భద్రతే ఆర్టీసీ భద్రత...

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...**



**మెదక్ జనవరి 1( మన వార్త ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.నిమెదక్ ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.నిఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.నిమాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, స్కూల్-కళాశాలలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.నిరోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరియు పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు అదనపు కలెక్టర్ సూచించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు.నిఈ కార్యక్రమాల అమలులో పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు.నిఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెదక్ సిద్దిపేట జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం

**-నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులు...**

**-ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు, మరణాలు...**

**-బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్...**

**ఎల్కతుర్తి జనవరి 01 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మీదుగా వెళ్లే మెదక్ సిద్దిపేట జాతీయ రహదారి గత కొద్ది నెలలుగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.నిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ మరమ్మతు పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో నడిరోడ్డుపై కంకర విస్తరించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయని ఇప్పటికే పలువురు గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆరోపించారు.నిముఖ్యంగా రాత్రి వేళల్లో సరైన సూచిక బోర్డులు, హెచ్చరికలు లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పనులపై పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.నిఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని ప్రాణనష్టాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే రోడ్డు పనులను వేగవంతం చేసి నడిరోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ప్రయాణికుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను మాంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలి...



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**మెదక్ జనవరి 1 ( మన వార్త ప్రతినిధి)** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిజిల్లా కలెక్టర్ గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయంలోనికుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌ను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేకపూజ కార్యక్రమలు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు.నిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు.

## గుగ్గిళ్ల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణి



**-ప్రారంభించిన గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ మల్లయ్య...**

**బెజ్జంకి,జనవరి1( మన వార్త ప్రతినిధి** )సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టత్మాకం గా తీసుకున్న ఇందిరమ్మ చీరల పంపిణీ గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగ్యాని లావణ్య,పంతంగి వెంకటేష్ గౌడ్,కొంకటి సురేష్, కొంకటి సంపత్,దూశెట్టి రాజు,కొంకటి కుమార్,సీత రేణుక, పోతూ భూలక్ష్మి, బోయిని ప్రశాంత్, వివో భాగ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభ సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి

**దర్శించుకున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్**

**కొండగట్టు, జనవరి 1( మనవార్త ప్రతినిధి)**నూతన సంవత్సర శుభసందర్భంగా జగిత్యాల జిల్లా లోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంను ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్లు మరియు ముత్యంపేట గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుభిక్షం కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, భద్రతా ఏర్పాట్లను ఆలయ అధికారులు సమర్థవంతంగా నిర్వహించారు. దర్శనానంతరం నేతలు ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు. నూతన సంవత్సరం ప్రారంభ వేళ కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేయడం ఎంతో శు భప్రదమని పేర్కొంటూ, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి – 01** రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి 01** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ హైస్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుకల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది.




సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు భారత దేశంలోని 28 రాష్ట్రాల ప్రజల యొక్క వేషధారణలు వేసి 28 రాష్ట్రాల ప్రజలు తినే సుమారు 150 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి 28 ఫుడ్ స్టాళ్లలో ప్రదర్శించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పుర ప్రముఖులు వచ్చి వీక్షించి, విద్యార్థులను ప్రశంసలతో ముంచెత్తడం జరిగింది.నిఅనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ పాటలపై విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశ ఉపఖండం విభిన్న మతాలు, విభిన్న భాషలు, సంస్కృతులతో, వేషాధారణలతో కూడిన దేశమని కావున భారతదేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలలో వివిధ ఆహార అలవాట్లు కలిగి ఉన్నారని తెలియజేస్తూ, వివిధ రాష్ట్రాల వేషధారణ పట్ల, వారి ఆహార అలవాట్ల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఈ ఫుడ్ ఫెస్టివల్ చాలా ఉపయోగపడుతుందన్నారు. భారతీయులందరము సమైక్యంగా ఉండడానికి ఇటువంటి ఉత్సవాలు, కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యాభిమానులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రీడా జెర్సీలు పంపిణీ



**-లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత...**

**బెజ్జంకి, జనవరి 1(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ క్రీడాకారులకు జెర్సీలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి క్రీడల్లో యువత మరింత శ్రద్ధ వహించేల ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యంతో జెర్సీలను పంపిణీ చేసినట్టు సర్పంచ్ ముక్కీస కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ముక్కీస రత్నాకర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రత్యేక పూజలు




**-శేష వస్త్రంతో సత్కరించిన వేద పండితులు...**

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం...**

**గజ్వేల్ జనవరి 01 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశికుంట నర్సారెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం కుటుంబ సభ్యులతో కలసి ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలకగా, అనంతరం వేద పండితులు నర్సారెడ్డి దంపతులను శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంక్షా రెడ్డి, పాలకమండలి సభ్యులు జగన్నాథచార్యులు, శ్రీనివాస్, శేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని క్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఎన్ సీ రాజమౌళి



**గజ్వేల్ జనవరి 01 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి గురువారం మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు తాజా మాజీ కౌన్సిలర్ చందు, అర్చన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి



**పెబ్బేరు. జనవరి01(మన వార్త ప్రతినిధి)**రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) వాసుదేవ రావు అన్నారు. గురువారం పెబ్బేరు ఎంవీఐ కార్యాలయంలో పెబ్బేరు ఎస్సై  2 దివ్య రెడ్డితో కలిసి మాసోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతి వేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, బైక్ నడిపే వారు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం తోలరాదని, కారు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. అదేవిధ:గా ఆటోలు, మ్యాక్సి క్యాబ్లు, లారీలు, స్కూలు బస్సులు నడిపే వారు రహదాని భద్రతా నియమాలను ఆటించాలని, వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉషన్న, ఆఫీసు సిబ్బంది ఉమారాణి, వెంకటేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ ప్లేట్ల తయారీ మిషను ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య



**ములుగు జిల్లాజనవరి1 మన వార్త ప్రతినిధి** ములుగు మండలంలో జగ్గన్నపేటలో మంత్రి సీతక్క సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పేపర్ ప్లేట్లు తయారీ కి సంబంధించిన మిషన్లను అందజేయడం జరిగింది. పేపర్ ప్లేట్ల మిషను ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అనంతరం స్థానిక సర్పంచి అర్రెశీ వెంకన్నతో సూర్య మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక రకాలైన ఉపాధి కల్పిస్తుందని దానిలో భాగంగానే ఈ యొక్క పేపర్ ప్లేట్లు తయారీ అని దీనిని మహిళలు ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా సూర్య అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరీష ఆది రెడ్డి ,వార్డు మెంబర్లు, యూత్ నాయకులు కన్నబోయిన తిరుపతి, భూషణ్ తదితరులు పాల్గొన్నారు

## జనవరి 3న సిపిఎం నిరసన కార్యక్రమం



**మధిర జనవరి01( మన వార్త ):** సిపిఎం నాయకులు కార్యకర్తలపై భౌతిక దాడులు,అక్రమ కేసులకు నిరసనగా జనవరి 3న మధిరలో భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఎం డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ పాల్గొంటారని తెలిపారు. ఇటీవల కాలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల తరువాత సిపిఎం పార్టీ కార్యకర్తల పైన నాయకుల పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం వారే తిరిగి సిపిఎం పార్టీ కార్యకర్తలపై కేసులు బనాయించడం హత్యాయత్నం వంటి తీవ్రమైన నేరాలు మోపి సిపిఎం పార్టీ కార్యకర్తలను జైలుకు పంపించడం నియోజకవర్గంలో పోలీస్ శాఖ వారికి ఇదే ప్రధాన కర్తవ్యంగా మారింది అన్నారు. ఎక్కడ చట్టాన్ని చట్టంగా అమలు చేయకుండా అధికార పార్టీ కి చెందిన మల్లు భట్టి విక్రమార్క మల్లు నందిని ఆదేశాలే తప్ప వాస్తవాలను గమనించే పరిస్థితుల్లో పోలీసులు లేరని మధిర నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని అన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీ నాయకుల ప్రాపకం కోసం పోటీలు పడుతూ దాడి చేసిన వారి మీద కేసులు పెట్టకుండా దాడికి గురై దెబ్బలు తిన్న వారిపై గాయాలు అయిన వారిపై తల పగిలిన వారిపై పళ్ళు విరిగిన వారిపై కేసులు బనాయించడం చేస్తున్నారని అన్నారు. చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో సిపిఎం నాయకులు స్వామినేని రామారావు హత్య చేసిన నిందితులను అరెస్టు చేయకపోగా తప్పుడు ప్రచారాలు చేస్తూ వారి కుటుంబ సభ్యులను మరింత వేధింపులకు గురి చేస్తున్నారు కోడుమూరు గ్రామంలో ఎన్నికల అనంతరం జరిగిన ఘర్షణలో సిపిఎం వారికి తలలు పగిలాయి పళ్ళు విరిగాయి చింతకాని స్టేషన్లో దరఖాస్తు ఇస్తే కేసు పెట్టకపోగా దెబ్బలు తిన్న సిపిఎం వారిపైనే హత్యాయత్నం కేసులు పెట్టారు కాంగ్రెస్ వారిపై దరఖాస్తు ఇచ్చిన ఎలాంటి కేసు నమోదు చేయలేదు. ఏ చిన్న ఘర్షణ జరిగిన కాంగ్రెస్ పార్టీషన్ ఇస్తే హత్యాయత్నం కేసులు నమోదు అవుతున్నాయి. ఆళ్లపాడు గ్రామంలో జరిగిన ఘర్షణలో సిపిఎం కార్యకర్తలు 8 మంది పై అధ్యయనం కేసు పెట్టారు అక్రమంగా సిపిఎం కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించి రాత్రంతా పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు తొర్లపాడు గ్రామంలో చిన్న తోపులాటను ఆసరా చేసుకొని ఎర్రుపాలెం మండలం సిపిఎం కార్యదర్శి మద్దాల ప్రభాకర్ తో సహా 8 మంది పై హత్యాయత్నం ఎస్సీ ఎస్టీ యాక్ట్ పెట్టి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారు. పాతర్లపాడు లో సిపిఎం సర్పంచ్ విజయోత్సవ ఊరేగింపు ముందుకు వచ్చి దూషించిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసు పెట్టకుండా సంయమనం పాటించిన సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు తో సహా 25 మందిపై అక్రమ కేసు పెట్టారు. ఈ విధంగా మధిర నియోజకవర్గంలో జరిగిన సంఘటనలతో సంబంధం లేకుండా వాస్తవాలతో సంబంధం లేకుండా భట్టి విక్రమార్క మల్లు నందినీల అండదండలతో గ్రామంలో సిపిఎం కార్యకర్తలపై అడ్డగోలుగా దాడి చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన కు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య తేలప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్



**మధిర, జనవరి 1( మన వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన 22 వార్డులనిముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓటర్ల ముసాయిదా జాబితాను నిమున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఓటర్ల జాబితాలో పేర్లు,చిరునామాలు,వయస్సు తదితర అంశాల్లో ఏవైనా తప్పులు,సవరణలు అవసరమైతే సంబంధిత అభ్యంతరాలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవచ్చున్నారు. అందిన అభ్యంతరాలను పరిశీలించి,నిబంధనల మేరకు సరిదిద్దనున్నట్టు స్పష్టం చేశారు. తుది జాబితా ఈనెల 10న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**–నూతన అధ్యక్షులుగా పల్లపోతు ప్రసాదరావు బాధ్యతలు...**

**మధిర,జనవరి1( మన వార్త ):** శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులతో మధిరలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చేకూరి వినోద్ అన్నారు. నిమధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నూతన అధ్యక్షులుగా పల్లపోతు ప్రసాదరావు మరియు కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం జరిగింది. నిఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, పల్లపోతు ప్రసాదరావు మధిరలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు అందించారని గుర్తు చేశారు. నిప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ధనిశెట్టి శ్రీనివాసరావు, శశి,మువ్వా రామకృష్ణ, చల్లా శ్రీనివాస్ రెడ్డి, దుబాషి రాజేష్, నవీన్, సుంకర సీతారాం, కోన నరసింహారావు, రమేష్,రామారావు, రావూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి



**–బీఎస్పీ శ్రేణులకు పిలుపు...**

**–జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్...**

**మంచిర్యాల, జనవరి 01 (మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని మామ్స్ మిల్లెట్స్ హోటల్లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరవేస్తామన్నారు. నాయకులు, జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు, అన్ని మున్సిపాలిటీలతో పాటు, మందమర్రి మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జగిత్యాల జిల్లాల జోనల్ ఇన్చార్జ్ కాదాసి రవీందర్, జిల్లా ఇన్చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మడిపల్లి రాములు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మసోత్సవాల కార్యక్రమం

**సిద్దిపేట జిల్లా,జనవరి 01,( మన వార్త ప్రతినిధి )** జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు –2026 సడక్ సురక్ష అభియాన్ జనవరి 1 నుండి జనవరి 31,వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రహదారి భద్రతా మసోత్సవాలు ప్రారంభం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రత మసోత్సవాలు జనవరి 1 నుండి జనవరి 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ నెల మొత్తం రోజువారీగా ఏ రోజు కా రోజు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో షెడ్యూలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పలు విద్యాసంస్థల్లో మరియు కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్లపై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రతి అధికారి పనిచేయాలని ఆదేశించారు. అనంతరం రోడ్డు భద్రత మసోత్సవాల సంబంధించి ప్రతిజ్ఞను అధికారులు అందరితో చేయించారు. వివిధ కరపత్రాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ అబ్దుల్ హమీద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్టిఏ కమిటీ సభ్యుడు సూర్య వర్మ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ రాజ్...



**మెదక్ జనవరి 1( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026వ సంవత్సరం డైరీ, క్యాలెండర్ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ లు ఆవిష్కరించారు. నిఈ కార్యక్రమంలో జిల్లా టిజిటిఏ అధ్యక్షుడు మొహమ్మద్ గఫార్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఏవో యునస్, వివిధ మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 01 (మన వార్త ప్రతినిధి):** జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నుమర్యాదపూర్వకంగా కలిసిన కడ్తాల్ మాజీజెడ్పిటిసి దసరత్ నాయక్**

**కల్వకుర్తి. జనవరి. 01. మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రం లోని టిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దశరథ్ నాయక్. నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజు తెలంగాణ మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చులు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే రాబోవు జెడ్పిటిసి. ఎంపిటిసి. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యచరణ పై చర్చించడం జరిగింది. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయం కోసం ఒక సైనికుల ముందుకు వెళ్లాలని ఆ ఎన్నికల్లో భారీ విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి కానుకగా అందించాలని చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్. వార్డు సభ్యులు రవి నాయక్. నాయకులు మహేష్. సంతోష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె సంప్రదించండి..

**-మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్...**

**జమ్మికుంట,జనవరి 01( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని



నోటీస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. జనవరి 01 నుండి 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక,ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి,భాస్కర్, శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా ప్రయాణికులకు గాయాలు ఆసుపత్రికి తరలింపు...



**నార్సింగి జనవరి 1 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల పరిధిలో జప్తి శివనూర్ దారిలో 44 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్నటువంటి ట్రాలీ ఆటో అజాగ్రత్తగా నడపడం వల్ల జాతీయ రహదారి ప్రక్కన గుంతలో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించారు, వీరంతా కూడా రామాయంపేటకు చెందిన సంతోష్ అనిల్ నవీన్ సునంద సుగుణ రాములు రాకేష్ లు గా గుర్తించారు.

## క్షతగాత్రులకు శస్త్ర చికిత్స నిర్వహించిన స్లీపర్ సెక్యూరిటీ గార్డ్...



**రామాయంపేట జనవరి 1 ( మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్యం అందాల్సిన చోట నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది.నిమెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిప్రతిరోజూ నలుగురు డాక్టర్లు విధుల్లో ఉండాల్సి ఉండగాడనికేవలం ఒక్క డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.నిగురువారం ఆటో బోల్తా ఘటనలో గాయపడిన ఎనిమిది మందికిడనిడాక్టర్ లేకపోవడంతో స్వీపర్లు, అటెండర్లు కుట్లు వేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.నిఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతోఎంట్రీ ఫీజు లేకుండా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కల్వకుర్తి. జనవరి 01.మన వార్త ప్రతినిధి**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఉప్పల వెంకటేష్ సహకారంతో



కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ తలకొండపల్లి మండల కేంద్రంలో మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుంది.మొదటి బహుమతి 50,000.రెండవ బహుమతి 30,000.మూడవ బహుమతి 20,000.టోర్నమెంట్ ప్రవేశ రుసుము లేదు.టోర్నమెంట్ ప్రారంభతేది07/01/2026,బుధవారం.ఉదయం :9 గంటలకు.మ్యాచ్ టైమికి 30 నిమిషాల ముందే గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలి.ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కలదు.నిఅంపర్ దే తుది నిర్ణయం తుది నిర్ణయం.కల్వకుర్తినియోజకవర్గంలోని క్రీడాకారులు మాత్రమే అర్హులు.ఎవరి కిట్టు వారిదే.నిప్రతిమ్యాచ్8ఓవర్లు.గెలుపొందిన టీం వారికి షీల్డ్ లప్రధానోత్సవం, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కలదు.రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ:05/01/2026సోమవారం,మధ్యాహ్నం 2 గంటల వరకు.టీం రిజిస్ట్రేషన్ కోసంకల్వకుర్తి మండలం/మున్సిపాలిటీ/చారకొండ మండలం: 9848683362.ని91 94401 84567,వెల్దండ మండలం:91 99512 47392,ని91 99850 45096,నిఆమనగల్ మండలం/మున్సిపాలిటీ :9494251165,919705050438,919248455700నికడ్తాల్ మండలం: ం91 94402 32989,ం91 96662 44063తలకొండపల్లి మండలం: 91 84988 23407,ని91 99481 56863నిమాడుగుల మండలం: 919705040801నినిటీంఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, డాక్టర్ఉప్పల అఖిల్,నిడాక్టర్ ఉప్పల అనిల్.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు




**సిద్దిపేట జిల్లా, జనవరి 1,( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక బస్టాండ్ వద్ద కేకు కట్ చేసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్,సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పేదల పక్షాన నిలబడుతూ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నర్సారెడ్డి నిఅన్నా అంటే నేను ఉన్న అంటూ అందరికీ అందుబాటులో ఉంటూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, కాంగ్రెస్ నాయకులు జితేందర్, గోవర్ధన్ రెడీ,వివిధ గ్రామాల సర్పంచ్ లు కవిత నర్సింలు, మంద నాగిరెడ్డి, ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు,కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**వెంకటాపూర్ రామప్ప జనవరి1 మన వార్త ప్రతినిధి** లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం సర్పంచ్ పాలకమండలి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు సర్పంచ్ వంశవతి రమేష్ లు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు కొత్త సంవత్సరానికి కొత్త పాలక మండలి సమన్వయంతో పని చేసి గ్రామంలో ఆదర్శంగా నిలవాలన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి ,మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి ,కడివెండి తిరుపతి, పొన్నం మౌనిక ,మద్దెల సువర్ణ ,గాజవైన వనిత ,అజ్మీర రజిత, నీలం రవి ,పంచాయతి సెక్రటరీ ,నాగరాజు, గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు

## పోతుగల్ లో నూతన పాలకవర్గానికి సన్మానం



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్,జనవరి 01:**-రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని డా.బిఆర్ అంబేద్కర్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోల కృష్ణ అలాగే వార్డు సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తరువాత భారత రాజ్యాంగం ద్వారా మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ఆధారంగా మేజర్ పంచాయతీ గ్రామానికి మొదటిసారి మాదిగలకు సర్పంచ్ పదవి దక్కడం ఆనందంగా ఉందని సంఘం సభ్యులు పేర్కొన్నారు. తదుపరి సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఆదరించి గెలిపించిన గ్రామ ప్రజలకు నాకు సహకరించిన నా సంఘం సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని వాటికి సరిపడా నిధులు లేవన్నారు.గ్రామం అభివృద్ధిలో నా తోటి పాలకవర్గం తో కలిసి పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధుల ద్వారా నిధులు మంజూరు చేయించి పని చేస్తానని తెలుపుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ఉపసర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ లు పాలకవర్గం లేక గ్రామంలో అభివృద్ధి ఆగిపోయింది. ప్రస్తుతం అనేక సమస్యలు మా ముందున్నాయని ఇప్పుడే నూతనంగా ఎన్నికై సందర్భంగా మాకు గ్రామ పరిస్థితి అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు.సర్పంచ్ సహకారంతో మేమంతా కలిసికట్టుగా గ్రామం అభివృద్ధికి తప్పకుండ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లచ్చిగారి రమేష్,సంఘ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**-పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్...**

**సిద్దిపేట జిల్లా జనవరి 1,( మన వార్త ప్రతినిధి )**నిత్యం ప్రపంచంలో ఏం జరుగుతుంది, ప్రజలకు ఏం కావాలి, ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేయాలి, ఎవరు అవినీతి చేస్తున్నారు ఎవరు అన్యాయం చేస్తున్నారు ఎలాగైతే ప్రజలు బాగుపడుతారు ఇలా అనేకమైన ఆలోచనలతో ప్రజలకు, ప్రభుత్వాలకు వారధి గా ఉంటూ ఎవరికీ భయపడకుండా, కుటుంబ సభ్యులకు దూరం, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వార్తలు సేకరిస్తూ నిర్భయంగా వార్తలు రాస్తున్నటువంటి పత్రిక, మీడియా మిత్రులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శనానికి భారీ భక్తజనం



**వెంకటాపూర్ రామప్ప జనవరి1 మన వార్త ప్రతినిధి** మండలంలోని యునెస్కోగుర్తింపు పొందిన పాలంపేట రామప్ప దేవాలయానికి పర్యాటకులు భారీగా పెరిగారు నూతన సంవత్సరం వేడుకలతో పాటు మేడారం వనదేవతలను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రామప్ప లోని రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకునినిరామప్ప సరస్సులో బోట్ షికారు చేస్తూ హాల్లధకరమైన వాతావరణాన్నిఆస్వాదిస్తూ అనందముగుదులైనారు

## ఘనంగా మాజీమంత్రి కీ.శే చెరుకు ముత్యం రెడ్డ జయంతి వేడుకలు



**చేగుంట జనవరి 1ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద మాజీ మంత్రి కీ:శే:ముత్యం రెడ్డి 80 వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ మన చేగుంటను అభివృద్ధిలో ముందు ఉంచిన మహా నాయకుడు ముత్యం రెడ్డి, అని కొనియాడారు, చేగుంట మండల కేంద్రానికి ప్రభుత్వ కళాశాల తో పాటు, మార్కెట్ కమిటీ గోదాములు,ఇల్లు లేని వారికి పట్టాలు ఇలా ఎన్నో మరువలేని జ్ఞాపకాలు చేగుంటలో ఉన్నాయన్నారు. ముత్యం రెడ్డి ప్రజల గుండెల్లో గుండెల్లో ఎప్పుడు నివసించే ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్,చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, రాంపూర్ ఉపసర్పంచ్ శ్రీశైలం, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోజమిల్,స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్,సీనియర్ నాయకులు, అయిత పరంజ్యోతి, పుర్ర ఆగం,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహేష్, యువ నాయకులు సశీద్రుగు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, రాజకుమార్, ప్రతాప్ గౌడ్,పోతంపల్లి ఎండిఅలీ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్



**కల్వకుర్తి జనవరి 1 మన వార్త ప్రతినిధి** హైదరాబాదులోని సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిగారినిమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక ముఖ్యమంత్రిని కలవాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుండేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సామాన్యుడు కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కలవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి అనేది జరుగుతుందని అందులో భాగంగానే ఎంతోమంది నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు.ఉచిత కరెంటు.మహిళలకు ఫ్రీ బస్సు. షాదీ ముబారక్. కళ్యాణ లక్ష్మి.ఇలా ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశ పెట్టడమే కాక అందే విధంగా చూస్తే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ లో భారీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధిస్తుందని ఈరోజు నూతన సంవత్సరం సందర్భంగా మన ప్రాంత ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు చెప్పడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మహేష్ అన్నారు

## తల్లిదండ్రులు లేని పిల్లల కోసం నూతన సంవత్సరం వేడుకలు

**-డీఈవో రమేష్ కుమార్...**

**కల్వకుర్తి. జనవరి.01. మన వార్తా ప్రతినిధి** అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో రమేష్ కుమార్ అన్నారు.నిగురువారం నూతన సంవత్సరం సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో కొనసాగుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం కార్యక్రమానికి డీఈవో రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.నిఅనంతరం డిఇఓ మాట్లాడుతూ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ, ఆత్మీయతతో ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమాజంతో అనుబంధ భావన పెంపొందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని కోరారు.విద్యార్థుల సమస్యలను డీఈవో అడిగి తెలుసుకొని, వారి మానసిక స్థైర్యాన్ని పెంచడంతో పాటు సమగ్ర విద్యా అభివృద్ధికి అవసరమైన చర్యలుతీసుకోవాలనిసూచించారు.గతంలో విద్యార్థుల కోసం నిర్వహించిన సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను ఈ సందర్భంగా డిఇఓ గుర్తు చేశారు.విద్యార్థులు ఎలాంటి ఆత్మస్థైర్య లోపానికి లోనుకాకుండా మంచి చదువు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రంగుల ముగ్గులతో వాకిళ్లు శోభాయమానం..



**జమ్మికుంట, జనవరి 01( మన వార్త ప్రతినిధి):**సంవత్సరం అంతా వేసే ముగ్గులు ఒక ఎత్తయితే సంక్రాంతి నెల అంతా కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ వేసే ముగ్గులు మరో ఎత్తు.కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు వాకిళ్లు రంగుల ముగ్గులతో అందంగా సందడి కావాల్సిందే.గత సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పట్టణంలో మహిళలు, పిల్లలు ఉదయాన్నే లేచి ఇంటి ముందు రకరకాల ముగ్గులు వేశారు. వాటికి అందంగా రంగులు అద్ది సందడి చేశారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ బంధువులకు,స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు.రకరకాల ముగ్గులతో పట్టణంలోని వాకిళ్లు రంగులమయం అయ్యాయి.

## భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ ...**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పూజలు...**

**వేములవాడ, జనవరి - 01** వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నిభీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.నిఏర్పాట్ల పరిశీలననిసమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. నిబద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.నిభీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు నిపరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## బహ్రెయిన్‌లో భీమా కోరేగాం విజయోత్సవ సభ- 500 మంది మహార్ యోధులకు ఘన నివాళులు




**వేములవాడ టౌన్ జనవరి 01 (మన వార్త)** భీమా సేనా బహ్రెయిన్ టీమ్ ఆధ్వర్యంలో గురువారం రోజున బహ్రెయిన్‌లో భీమా కోరేగాం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భీమా కోరేగాం యుద్ధంలో వీర మరణం పొందిన 500 మంది మహార్ యోధులకు ఘన నివాళులు అర్పించారు.నిఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, చరిత్ర తెలియనివారు చరిత్రను సృష్టించలేరు అని బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేడ్కర్ చెప్పిన మాటలను స్మరించారు. మరుగున పడిపోయిన భీమా కోరేగాం యుద్ధ చరిత్రను, 500 మంది మహార్ సైనికులు 28,000 మంది పీష్వా సైన్యంతో భీకర యుద్ధం చేసి విజయం సాధించిన వీరగాథను సమాజానికి వివరించారు. ఈ విజయం దళిత సమాజ ఆత్మగౌరవం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.నిఈ సభలో భీమా సేనా బహ్రెయిన్ టీమ్ అధ్యక్షులు జై భీమ్ చంద్రశేఖర్, సభ అధ్యక్షులు జై భీమ్ జాని, జై భీమ్ అనిల్, జై భీమ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాసులు, అలాగే మల్లయ్య, విక్రమ్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతకు చరిత్రపై అవగాహన పెంచడంతో పాటు, సమానత్వం, న్యాయం, మానవ గౌరవ విలువలను గుర్తు చేయడమే లక్ష్యంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

# కుటుంబంపై కొందరు వ్యక్తులు దాడ

## నిందితుల జ్యుడీషియల్ రిమాండ్

**-సిద్దిపేట్ టు టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 1,( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో సాయుధ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె. రజనీకాంత్, కుటుంబ సభ్యులపై కొందరు వ్యక్తులు అత్యంత అమానుషంగా దాడికి పాల్పడ్డారు. జనవరి 1వ తేదీ (అర్ధరాత్రి 31 డిసెంబర్ అర్ధరాత్రి దాటిన తర్వాత) సుమారు 01:15 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.బాధితుడు రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, అర్ధ రాత్రి తన ఇంటి ముందు నిఖిలేశ్వర్ మరియు కొందరు వ్యక్తులు కాలనీ లో అరుస్తూ, గట్టి గట్టిగా అసభ్యకరంగా మాట్లాడుతుండటంతో, వారిని ప్రశ్నించినందుకు ఆగ్రహించి సుమారు 10 నుండి 15 మంది గుంపుగా వచ్చి దాడికి దిగారు. వారు కర్రలు, రాళ్లతో ఇంటిపైకి వచ్చి దౌర్జన్యం చేయడమే కాకుండా, అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి రజనీకాంత్‌ను బయటకు లాగి విచక్షణారహితంగా కొట్టారని, ఈ దాడిలో రజనీకాంత్‌ను కాపాడబోయిన ఆయన తండ్రి నర్సింలు, తల్లి ఎల్లవ్వ, అత్తమ్మ పద్మ ను కూడా నిందితులు చేతులతో కొట్టి, కాళ్లతో తన్నారు. బాధితులకు తీవ్ర రక్త గాయాలయ్యాయి.తమపై దాడి చేసి, చంపేస్తామని బెదిరించిన నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని సిద్ధపేట -×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది . నిందితుల్లో ఏడుగురిని ( 7 ) గురువారం పట్టుకొని జ్యుడీషియల్ రిమాండ్ కొరకు పంపించడం జరిగినది. మిగతా వారి కోసం గాలింపు చర్యలు తీసుకోవడం జరుగుతుందని , త్వరలో పట్టుకుంటామని తెలియజేదమైనది.రిమాండ్కు తరలించిన నిందితుల వివరాలు :నిబొడిగె నిఖిలేశ్వర్, కొండ్ర మహేశ్ , కుంచల తరుణ్ , కథ రాజశేఖర్ , కథ కార్తీక్ , బొడిగె నితీష్ గౌడ్, మల్లోజి రాకేష్



# హ్యాపీ న్యూ ఇయర్ రేవంత్ అన్న..



**కరీంనగర్ జనవరి 01 (మన వార్త )**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఒంటి చేత్తో గ్రౌండ్లో ఉండి గెలిపించానని ముఖ్యమంత్రి కి రాజేందర్ రావు వివరించారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాలపై ప్రత్యేక దృష్టి సాధించానని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు కోసం అర్ధరాత్రి వరకు ప్రచారం నిర్వహించానని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వారికి అన్ని రకాలుగా వెన్ను దన్నుగా ఉండి 11 మంది సర్పంచులను గెలిపించానని తెలిపారు. కరీంనగర్ నగరం తో పాటు కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రౌండ్లో ఉండి వర్క్ చేస్తున్నానని ముఖ్యమంత్రికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతము. సర్పంచుల గెలుపులో కీలక పాత్ర పోషించిన రాజేందర్రావును ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రాజేందర్ రావు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నగర పాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయాలని రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకునేలా క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారని రాజేందర్రావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేళ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో 11 మందినీ గెలిపించడంపై సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి సంతోషం వ్యక్తం చేశారని రాజేంద్ర రావు పేర్కొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం..



**జమ్మికుంట, జనవరి 01( మన వార్త ప్రతినిధి):**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో గురువారం మున్సిపల్ ఎన్నికల బిజెపి సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు.గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల రాజేందర్ అన్ని రకాల అభివృధి చేశారని,నేటికీ ఆయన చేసిన అభివృద్దే కనపడుతుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం గానీ,స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గానీ చేసింది శూన్యం అని నాయకులు స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచాడని,గెలిచిన తర్వాత నియోజక వర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేసింద్రో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్,పోడేటి అనిల్, ఇటుకల సరూప,గర్రెపల్లి నిరుపా రాణి,మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్ధన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊడుగుల మహేందర్,శనిగరపు రవి,గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, కడెం సతీష్ ,అహ్మద్ పాషా, పుల్లూరు ప్రశాంత్, పసునూటి శివ, లల్లూ, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్,రావుల మైపాల్, అప్పల రవీందర్, పోలు వెంకటేష్, మంతిని అశోక్, మేడిపల్లి కుమార్, కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం అధ్యక్షులు గుండుర్ లక్ష్మీనరసింహారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు



**కల్వకుర్తి జనవరి 1 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోనూతన సంవత్సరం సందర్భంగాతెలంగాణ రాష్ట్రసర్పంచులసంఘంఅధ్యక్షులుగూడూరు లక్ష్మీనరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సరంశుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహారెడ్డిమాట్లాడుతూ.ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త లక్ష్యాలతో అన్నిట్లో గొప్ప విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూప్రజలందరూఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటూ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులుమూడ అశోక్ .నిజక్కంనాగార్జున.క్యామవెంకటేష్.మల్లయ్య.సిద్ధిగారివెంకటేష్.రాయికంటి.సురేష్.గుడెపు మహేష్. బలరాజ్ .నిసిద్దిగారి కరుణాకర్. శ్రీరామ్.రాజు.రాఘవ.నిమహేందర్.తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేదలకు ఇండ్లు ఇవ్వటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది



**కల్లూరు,జనవరి 1(మన వార్త):**ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పేదలను విస్మరించిందని మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ అన్నారు.సోమవారం వేల్పుల కుమారి నూతనంగా నిర్మించుకున్న గృహాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేల్పుల కుమారి 40 ఏళ్లగా ప్రభుత్వం ఇచ్చే ఇంటి కోసం ఎదురు చూశారని 2023లో పేదలకు రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేస్తూ ఇంటి మంజూరు పత్రాన్ని ఇస్తే ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇల్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు.రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని ప్రతి పేద వాళ్ళకి కెసిఆర్ ఇల్లు మంజూరు చేస్తారని అన్నారు.ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం,ప్రజల ప్రయోజనాలు,మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీనివాసరావు, చింతలపూడి బారిష్టర్,దేవ భక్తిని జనార్ధన్,కాటేపల్లి రాఘవరావు, గోళ్ళ మురళి,వేల్పుల రామకృష్ణ, గొర్రెపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలి

–కలెక్టర్ ను కలిసిన జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు...

**సంగారెడ్డి,జనవరి 01( మన వార్త ప్రతినిధి):** ఆంగ్ల నూతన సంవత్సరాది పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి గురువారం నాడు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కొత్త సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం మరింత స్ఫూర్తివంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు జిల్లాలో జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరిస్తున్నామని అందువల్ల జిల్లా యంత్రాంగం కూడా జర్నలిస్టుల పట్ల అదేవిధంగా సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు ఇటీవల కొత్త అక్రిడిటేషన్ పాలసీ వచ్చిందని దానిలో కూడా అనేక మార్పులు చేయాల్సిందిగా తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ జిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ని ఆధ్వర్యంలో ఇటీవల విజ్ఞప్తి చేశామన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి దీనికి సంబంధించిన వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. త్వరలో మార్పులు జరిగే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వ పాలసీ ప్రకారం అక్రిడిటేషన్ కార్డులను అందించాల్సిందిగా కోరారు. దీనికి తోడు ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల నిబద్ధతతో ఉన్నదని ఆయన వివరించారు. ఈ సంవత్సరము తీపి కబురు చెబుతామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ సంఘం నేతలకు హామీ ఇచ్చారని వివరించారు. ఆ ప్రకారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలతో పాటు ఉచిత విద్య వైద్య సౌకర్యాలను కల్పించాలని, బస్సు పాస్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. దీనికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వులు అందిన వెంటనే అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.





## పెద్దంపల్లి నూతన పాలకవర్గంతో నూతన సంవత్సరం సందర్భంగా మొదటి గ్రామసభ




**జమ్మికుంట,జనవరి 01( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం పెద్దపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకున్న పాలకవర్గం జనవరి1 నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఎటువంటి మార్పులు చేర్పులకుగాను ఒక కమిటీని ఏర్పరచుకున్నారు. ఈ కమిటీలో భాగంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం ,ఆరోగ్య సేవల మెరుగుదల కోసం తగు చర్యలు, ఉపాధి హామీ పథకం పై ప్రజలకు అవగాహన పరుస్తూ పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, ఉప సర్పంచ్ దొడ్డే నాగరాజు గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఎగీత పద్మ కుమార్, ఉప సర్పంచ్ దొడ్డే నాగరాజు, వార్డు సభ్యులు, కార్యదర్శి ప్రదీప్, ఎస్ ఆర్ పి సాంబ శివ చారి, ఏపీవో లక్ష్మణ్ రెడ్డి, ఆర్ పి స్వాతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ యూజర్లకు బిగ్ అలర్ట్..





**హైదరాబాద్** రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్, ప్రత్యేక ఆఫర్ల కోసం చాలా మంది క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. సక్రమంగా వాడితే ఇవి లాభదాయకంగా మారుతాయి. కానీ అదుపు తప్పితే మాత్రం ఇవే భారీ పన్ను సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు క్రెడిట్ కార్డు లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.నికొంతమంది తమ స్నేహితులు లేదా బంధువుల ఖర్చులను తమ కార్డులతో చెల్లించి రివార్డు పాయింట్లు సంపాదిస్తున్నారు. ఆ తర్వాత ఆ మొత్తాన్ని నగదు లేదా యూపీఐ ద్వారా తిరిగి తీసుకుంటున్నారు. బయటికి ఇది ఖర్చులా కనిపించినా, వాస్తవంగా అది నిజమైన వినియోగం కాకపోవచ్చు. ఇలాంటి లావాదేవీలను పన్ను శాఖ కల్పిత ఖర్చులుగా పరిగణించే అవకాశం ఉంది.నిమీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో చూపిన ఆదాయం తక్కువగా ఉండి, అదే సమయంలో క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో ఖరీదైన ప్రయాణాలు, విలాస వస్తువుల కొనుగోళ్లు, భారీ షాపింగ్ కనిపిస్తే వెంటనే అనుమానం వ్యక్తమవుతుంది. ఆధునిక డేటా విశ్లేషణల ద్వారా పన్ను శాఖ ఇలాంటి కేసులను గుర్తించి, ఖర్చుల మూలం గురించి వివరణ కోరవచ్చు.నిఇంకొందరు తమ క్రెడిట్ కార్డులను కుటుంబ సభ్యులు, స్నేహితులకు అప్పుగా ఇస్తున్నారు. దానికి బదులుగా నగదు లేదా డిజిటల్ చెల్లింపులు తీసుకుంటున్నారు. ఈ లావాదేవీలకు సరైన లెక్కలు లేకపోతే, ఖర్చులు మీ ఆదాయానికి సరిపోలకపోతే, పన్ను అధికారులు ఆ మొత్తాన్ని మీ వ్యక్తిగత ఆదాయంగా పరిగణించే అవకాశం ఉంది.నిజీతం పొందే ఉద్యోగుల్లో కొందరు అద్దె మినహాయింపు పొందేందుకు తల్లిదండ్రులు లేదా బంధువులకు అద్దె చెల్లించినట్లు చూపిస్తూ క్రెడిట్ కార్డు ఉపయోగిస్తున్నారు. కానీ వాస్తవ అద్దె ఒప్పందం స్పష్టంగా లేకపోతే, ఇంటి యజమాని తన రిటర్న్‌లో ఆ ఆదాయాన్ని చూపించకపోతే, అద్దె మినహాయింపును పన్ను శాఖ రద్దు చేసే ప్రమాదం ఉంది. అద్దె పేరుతో తిరిగి వచ్చిన మొత్తాలపై కూడా ప్రశ్నలు తలెత్తవచ్చు.నిఅందుకే క్రెడిట్ కార్డులను వినియోగించే సమయంలో జాగ్రత్త అవసరం. రివార్డుల కోసం అసలు అవసరం లేని ఖర్చులు చేయడం, లావాదేవీలను గందరగోళంగా ఉంచడం చివరికి ప్రయోజనాల కంటే పన్ను భారం పెంచే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# ముఖేష్ అంబానీ సంచలన ప్రకటన..



**ముంబై** దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక సమూహమైన రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ కీలక ప్రకటన చేశారు. రిలయన్స్ భవిష్యత్ దిశను నిర్ణయించే కృత్రిమ మేధస్సు మానిఫెస్టో ముసాయిదాను ఆయన తాజాగా ఆవిష్కరించారు. ఈ ప్రణాళిక ద్వారా రిలయన్స్‌లో పనిచేస్తున్న 6 లక్షలకు పైగా ఉద్యోగుల ఉత్పాదకతను 10 రెట్లు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అంబానీ వెల్లడించారు. ఇదే సమయంలో ఈ మార్పులు భారత ఆర్థిక వ్యవస్థ, సమాజంపై కూడా 10 రెట్లు ప్రభావాన్ని చూపించేలా రూపకల్పన చేసినట్లు స్పష్టం చేశారు.నికృత్రిమ మేధస్సు అనేది కేవలం సాంకేతిక సాధనం కాదని, మానవ చరిత్రలోనే అత్యంత ప్రభావశీలమైన పరిణామమని అంబానీ పేర్కొన్నారు. రిలయన్స్ ఈ మానిఫెస్టో ద్వారా ప్రపంచస్థాయిలో పోటీ పడగల స్వదేశీ లోతైన సాంకేతిక సంస్థగా మారుతుందని చెప్పారు. ఉద్యోగుల పని విధానాలను పూర్తిగా మార్చడం, వ్యాపార ఫలితాలను వేగవంతం చేయడం, నూతన ఆవిష్కరణలకు మార్గం వేయడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు.నిమానిఫెస్టో మొదటి భాగం సంస్థలో అంతర్గత పరివర్తనపై దృష్టి సారిస్తుందని అంబానీ వివరించారు. రిలయన్స్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న కొనుగోలు నుంచి చెల్లింపు, ఆర్డర్ నుంచి ఆదాయం, నియామకం నుంచి పదవీ విరమణ, ప్లాంట్ నుంచి పోర్ట్ వరకు ఉన్న ప్రధాన ప్రక్రియలను పూర్తిగా పునర్వ్యవస్థీకరించనున్నారు. మాన్యువల్ జోక్యాన్ని తగ్గిస్తూ, తక్షణ సమాచారం, వేగవంతమైన నిర్ణయాలు, నాణ్యత పెరిగేలా ఈ వ్యవస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.నిపునరావృత పనులను తగ్గించేందుకు కృత్రిమ మేధస్సు ఆధారిత ఆటోమేషన్‌ను విస్తృతంగా వినియోగించనున్నారు. చిన్న చిన్న విభాగాల మధ్య సమన్వయంతో పనిచేసే బృందాలను ఏర్పాటు చేసి, డేటా, కార్యకలాపాలు, పాలన, అభ్యాసం అన్నింటినీ ఒకే వ్యవస్థలో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మీడియా, వ్యాపార సేవలు, సేవా కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా సామాజిక ప్రభావం కూడా 10 రెట్లు పెరుగుతుందని అంబానీ ఆశాభావం వ్యక్తం చేశారు.నికృత్రిమ మేధస్సు ప్రజల ఉద్యోగాలను తీసేయడానికి కాదని, వారి పనితీరును మెరుగుపరచడానికి, సామర్థ్యాన్ని వెలికితీయడానికి మాత్రమేనని అంబానీ స్పష్టం చేశారు. స్వదేశీ సాంకేతికత, హార్డ్‌వేర్, రోబోటిక్స్, విభిన్న రంగాల్లో అనువర్తనాల ద్వారా సాంకేతిక స్వావలంబనను పెంపొందించడమే రిలయన్స్ దీర్ఘకాల లక్ష్యమని చెప్పారు. ఇది వ్యాపార వృద్ధితో పాటు దేశానికి కూడా మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.నిఈ మానిఫెస్టో అమలులో భాగంగా జనవరి 10 నుంచి 26 వరకు రిలయన్స్ ఉద్యోగులందరినీ కృత్రిమ మేధస్సు ఆధారిత ఆలోచనలు, కొత్త సూచనలు సమర్పించాలని అంబానీ ఆహ్వానించారు. ఉద్యోగుల ఆలోచనల నుంచే భవిష్యత్ రూపుదిద్దుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# సంవత్సరాంతంలో బంగారం ధర తగ్గింది..





**హైదరాబాద్** సంవత్సరం చివరి రోజున దేశీయ మార్కెట్లో బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. ఉదయం సమయానికి ఢిల్లీ మార్కెట్లో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర 1,36,340 రూపాయలకు చేరింది. ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో అదే పరిమాణం బంగారం ధర 1,36,190 రూపాయలుగా నమోదైంది. 22 క్యారెట్ బంగారం ధర కూడా ప్రధాన నగరాల్లో స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 1,24,990 రూపాయలు ఉండగా, ముంబై, చెన్నై, హైదరాబాద్‌లలో 1,24,840 రూపాయల వద్ద ట్రేడైంది.నిదేశీయంగా పెట్టుబడిదారుల లాభాల స్వీకరణ, అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న మార్పుల ప్రభావంతో బంగారం ధరలు కాస్త తగ్గినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర 4,401.59 డాలర్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. ఈ ఏడాది మొత్తం మీద బంగారం మంచి రాబడులు ఇచ్చినప్పటికీ, సంవత్సరాంతంలో మాత్రం కొంత సవరణ చోటుచేసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నిఇక వెండి ధరల్లోనూ పతనం కనిపించింది. డిసెంబర్ 31 ఉదయం కిలో వెండి ధర 2,39,900 రూపాయలకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్స్ ధర 75.85 డాలర్లుగా ఉంది. పరిశ్రమల అవసరాలు, దీర్ఘకాల పెట్టుబడులపై ఆసక్తి వల్ల వెండికి మద్దతు కొనసాగుతున్నప్పటికీ, తక్షణ లాభాల స్వీకరణ కారణంగా ధరల్లో ఈ తగ్గుదల కనిపిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఈ లక్షణాలు ఉన్న వారు జాగ్రత్త..



కొంతమంది తమకు తెలియకుండానే వారు వ్యాధితో పోరాడుతున్నారు. మానసిక వ్యాధులలో ఓసీడీ ఒకటి. ఈ వ్యాధి ఉన్న వ్యక్తి మానసికంగా చాలా ఇబ్బందులు పడుతుంటారు. చేసిన పనినే మళ్లీ చేయడం, కొంచెం నీట్ నెస్ లేకపోయినా అక్కడ ఉండటానికే భయపడటం, కడిగిన ప్లేట్స్, గ్లాసెస్ మళ్లీ కడగడం, ఎక్కువగా శుభ్రత గురించి ఆలోచించడం ఇవన్నీ ఓసీడీ లక్షణాలే. మెదడులోని సెరోటోనిన్ అనే న్యూరో ట్రాన్స్ మీటర్ అసమతుల్యత వలన ఈ ఓసీడీ సమస్య మొదలవుతుంది. దీనినే అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, ఓసీడీ అంటారు. ఈ వ్యాధి వలన యూత్ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారంట. దీని వలన వారు తమ స్నేహితులతో, సన్నిహితులతో ఎక్కువ క్లోజ్‌గా మూవ్ కాలేకపోతున్నారని, చేసిన పనినే మళ్లీ చేయడం వలన విసుగు, ఒత్తిడికి లోను అవుతున్నట్లు సర్వేలో తేలింది. అంతే కాకుండా ఈ మధ్య ఓసీడీ ఆత్మహత్యలను కూడా ప్రేరేపిస్తుందని విన్నాం. అయితే ఈ వ్యాధి అనేది వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉటుదంట. చాలా మంది ఇప్పటికే ఈ వ్యాధి బారిన పడి దాంతో పోరాటం చేస్తున్నా.. ఇది ఒక వ్యాధి అని గుర్తించలేకపోతున్నారు. ఓసీడీ బారిన పడిన వారు రోజువారీ కార్యకలాపాలు సవ్యంగా చేయలేరు. కడిగిన చోటే పదే పదే శుభ్రపరుస్తూ సమయాన్ని వేస్ట్ చేస్తారు అంటున్నారు నిపుణులు.

# యువతలో పెరుగుతున్న క్యాన్సర్..?




ప్రస్తుతం రోజు రోజుకు క్యాన్సర్ కేసులనేవి విపరీతంగా పెరుగుతున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా క్యాన్సర్ అనేది వస్తుందని చెబుతున్నారు నిపుణులు. ప్రారంభంలోనే దీనిని గుర్తిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని, లేకపోతే ప్రాణానికే ముప్పు అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. యువతలో పేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్స్ వారసత్వంగా వచ్చే అవకాశాలు ఉన్నాయంట. అదేవిధంగా మనం తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి, పర్యావరణ కారకాలు కూడా యువతలో క్యాన్సర్‌ను పెంచుతున్నాయంట. అందువలన యువత ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 45 ఏళ్లలోపు ఉన్న వారు చాలా మంది క్యాన్సర్‌తో పోరాటం చేస్తున్నారంట. కానీ వారు క్యాన్సర్‌ని త్వరగా గుర్తించకపోవడం వలన ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పొత్తికడుపులో విపరీతమైన నొప్పి, మోషన్‌లో బ్లడ్ రావడం, మల బద్ధకం లాంటి సమస్యలతో బాధపడేవారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వారు చెబుతున్నారు. ఇక ఇటీవల ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ క్యాన్సర్, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు చాలా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా, తాను తాజాగా ఓ వీడియోను విడుదల చేసింది. అందులో ఆమె మాట్లాడుతూ.. పొత్తి కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరగా, తనకు క్యాన్సర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అది ప్రారంభ దశలోనే ఉంది, ఈ మేరకు నేను చికిత్స తీసుకుంటున్నాను అందులో పేర్కొన్నారు.

# రాత్రి పడుకునే ముందు అరటి పండు తినడం మంచిదేనా?



అరటి పండు ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ ఒక అరటి పండు తినడం వలన అది మనలో ఇమ్యూనిటీని పెంచుతుందని వైద్యులు చెబుతుంటారు. అయితే మన పెద్దవారు రోజూ ఉదయం అరటిపండు తినాలని చెప్తారు. కానీ కొంత మంది రాత్రి పడుకునే సమయంలో అరటి పండు తింటుంటారు. ఇంకొంత మంది నైట్ షిఫ్ట్ చేస్తూ ఆకలిగా అనిపించినప్పుడు అరటి పండు తింటారు. అయితే అసలు రాత్రి సమయంలో అరటి పండు తినడం ఆరోగ్యానికి మంచిదేనా? దీని గురించి నిపుణులు ఏమనుకుంటున్నారో, ఇప్పుడు తెలుసుకుందాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు అరటి పండు తినడం ఆరోగ్యానికి మంచిదేనంట. కంటినిండా నిద్రపోవాలంటే ట్రిప్టోఫాన్ ఉన్న ఆహారాన్ని తినాలి. అయితే అరటి పండులో ట్రిప్టోఫాన్ పుష్కలంగా ఉంటుంది. అందువలన నిద్రపోయే ముందు అరటిపండ్లు తింటే హాయిగా నిద్ర పడుతుందని రాయల్ కాలేజ్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపిస్ట్స్ నిపుణులు అంటున్నారు. అంతే కాకుండా ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# అన్నం గంజి సీక్రెట్ ..!



దాదాపుగా అన్ని ఇళ్లల్లో అన్నం వండేటప్పుడు కచ్చితంగా గంజిని పాడవేస్తూ ఉంటారు.. అయితే ఆ నీటిని పారవేసే బదులు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. ఈ గంజిలో ఎన్నో పోషకాలు సైతం ఉంటాయి. పూర్వపు రోజుల్లో చాలామంది పూర్వీకులు గంజి తాగేవాళ్లు..గంజి తాగడం వల్ల శరీరానికి కలిగి ప్రయోజనాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి.. ఈ గంజిలో అధిక పోషకాలు ఉండడమే కాకుండా విటమిన్–%దీ,జ,జు% వంటివి కూడా పుష్కలంగా లభిస్తాయి. 1). ఈ గంజిని తాగడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. దీనివల్ల అలసట కూడా చాలావరకు తగ్గిపోతుందట. 2). గంజి చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఎండ నుంచి వచ్చేటువంటి ఇన్ఫెక్షన్ల ప్రభావాన్ని కూడా తగ్గించే శక్తి కూడా ఈ గంజికి ఉంటుంది అందుకే ఈ గంజీ నీటిని ముఖానికి కూడా పట్టించడం వల్ల పలు రకాల ప్రయోజనాలు ఉంటాయి. జుట్టు రాలడం నిరవడం వంటి సమస్యలను కూడా దూరం చేయాలి అంటే గంజిని తలకు పట్టించిన తర్వాత కనీసం 20 నిమిషాల పాటు అలా ఉంచి స్నానం చేయడం వల్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అన్నం వండిన తర్వాత వచ్చిన గంజిలో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చాలా పుష్కలంగా ఉంటాయి.. ముఖానికి అప్లై చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ వైట్ హెడ్స్ వంటివి తొలగిపోతాయి..గంజి తాగడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులను కూడా తగ్గించుకోవచ్చు. అంతేకాకుండా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుందట. ప్రతిరోజు ఈ గంజిని తాగే వారు వారి యొక్క శరీర ఉష్ణోగ్రతను కూడా కంట్రోల్ లో ఉంచేలా సహాయపడుతుంది. అంతేకాకుండా అధిక రక్తపోటుతో ఇబ్బంది పడుతున్న వారు ఇందులోకి కాస్త ఉప్పు కలుపుకొని తాగడం మంచిది. గంజి తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడడమే కాకుండా జ్వరం వంటి వాటిని రాకుండా చేస్తుంది.

# నిజాయితీగా తీసిన సినిమాలకు ప్రేక్షకులే పెద్ద బలం



**హైదరాబాద్** జాయితీతో కూడిన ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని 'ఈషా' సినిమా మరోసారి రుజువు చేసింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా విడుదలై అంచనాలను మించి విజయవంతంగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ప్రముఖ నిర్మాత సురేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రయూనిట్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.నినందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. వరుస విజయాలతో జోరు మీదున్న బన్నీ వాస్, వంశీ నందిపాటి ద్వయం 'ఈషా'తో హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడం విశేషం. డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా కథ, కథనం, టెక్నికల్ విలువలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది.నిసక్సెస్ మీట్‌లో సురేష్ బాబు మాట్లాడుతూ నిజాయితీగా సినిమా తీస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి స్పష్టం చేశారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అన్న భేదం లేదని, కంటెంట్ బలంగా ఉంటే ఏ సినిమా అయినా ఆడుతుందని చెప్పారు. ప్రేక్షకులు ఖర్చు పెట్టే డబ్బుకు, వెచ్చించే సమయానికి తగిన విలువైన కంటెంట్ ఇవ్వాలన్న బాధ్యత చిత్రసృష్టికర్తలపై ఉందన్నారు. ఎవరో కథను తిరస్కరించారని నిరుత్సాహపడకుండా, సరైన సమయం కోసం ఎదురుచూడాలని, పాజిటివ్‌గా ఉంటే విజయం తప్పకుండా దక్కుతుందని ఆయన సూచించారు.నిఈ సందర్భంగా నిర్మాత కెవిల్ దామోదర్ ప్రసాద్ కూడా మాట్లాడారు. బన్నీ వాస్, వంశీ నందిపాటిలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సినిమాల్లో చిన్నది, పెద్దది అన్న నిర్వచనం లేదని, ఆడితే అదే పెద్ద సినిమా అవుతుందని వ్యాఖ్యానించారు. 'ఈషా' ప్రయాణం ఎంతో కష్టసాధ్యమైందని, ఈ ప్రయాణంలో దర్శకుడు శ్రీనివాస్ ఎంతో శ్రమించాడని చెప్పారు. గత పదిహేను ఏళ్లుగా అతడి ప్రయాణాన్ని తాను గమనిస్తున్నానని, ఇప్పుడు తనను తాను నిరూపించుకున్నాడని ఆనందం వ్యక్తం చేశారు. సహనం, నమ్మకం ఉంటే ప్రతీ ఒక్కరికీ విజయం దక్కుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.నిమొత్తంగా 'ఈషా' విజయం మరోసారి ఒక విషయాన్ని స్పష్టంగా చాటింది. హడావుడి లేకుండా, నిజాయితీతో, కంటెంట్‌పై నమ్మకంతో తీసిన సినిమాలకు ప్రేక్షకులే అసలైన బహుమతి ఇస్తారని ఈ చిత్రం నిరూపించింది.

# ప్రభాస్ పవన్ మల్టీస్టారర్‌లో నిధి అగర్వాల్..



**హైదరాబాద్** 'రాజా సాబ్' చిత్రంతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న అందాల నటి నిధి అగర్వాల్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఈ హారర్ థ్రిల్లర్ చిత్రంలో ముగ్గురు కథానాయికలలో ఒకరిగా నటించిన నిధి, 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదికగా అభిమానులతో ముచ్చటించిన ఆమె, తమ ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు.నిఇటీవల పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రంలో కనిపించిన నిధి, ఇప్పుడు ప్రభాస్‌తో రాజా సాబ్‌లో నటించడం తనకు ప్రత్యేక అనుభూతి అని పేర్కొన్నారు. అభిమానులతో జరిగిన సంభాషణలో ఒకరు "తెలుగులో మీ డ్రీమ్ మల్టీస్టారర్ కాంబినేషన్ ఏది?" అని ప్రశ్నించగా, నిధి నవ్వుతూ "పవన్ కల్యాణ్ సర్, ప్రభాస్ సర్, నేనుడ దర్శకత్వం సందీప్ రెడ్డి వంగా" అని సమాధానం ఇచ్చారు. ఈ ఒక్క వాక్యం చాలు అన్నట్టుగా అభిమానుల్లో ఊహలకు రెక్కలు వచ్చాయి. ప్రభాస్ పవన్ కలయికలో నిధి హీరోయిన్‌గా నటిస్తే ఎలా ఉంటుందోనని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.నిఅంతేకాదు, అభిమానులతో సరదాగా మాట్లాడిన నిధి, వ్యక్తిగత ప్రశ్నలకూ హాస్యంగా స్పందించారు. బ్రేక్‌ఫాస్ట్‌కు ఎప్పుడు వస్తారు అని అడిగితే "రేపే డేట్" అంటూ నవ్వులు పూయించారు. డిన్నర్ ప్లాన్ గురించి అడిగిన మరో ప్రశ్నకు "మీరు ఎప్పుడు ప్లాన్ చేస్తారో చెప్పండి" అంటూ సరదాగా బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలతో నిధి సహజమైన వ్యక్తిత్వం మరోసారి బయటపడింది.నిప్రభాస్ సినిమాల గురించి అడిగిన ప్రశ్నకు నిధి 'సలార్' తనకు ఎక్కువగా నచ్చిన చిత్రం అని చెప్పింది. ప్రభాస్‌ను దేశంలోనే అతిపెద్ద సూపర్ స్టార్‌గా అభివర్ణించిన ఆమె, పవన్ కల్యాణ్, ప్రభాస్ ఇద్దరూ తమ అభిమానులను అపారంగా ప్రేమించే వ్యక్తులని ప్రశంసించారు. నిధి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారగా, అభిమానులు ప్రభాస్పవన్ మల్టీస్టారర్‌పై కలలు కంటూ స్పందిస్తున్నారు.

# ఫ్రెండ్స్‌లా కూడా మాట్లాడుకోవద్దా?..






**హైదరాబాద్** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌పై బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. సూర్య తనకు తరచూ సందేశాలు పంపేవాడంటూ ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారాయి. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఖుషీ తాజాగా స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చుకుంది.నిఓ మీడియా కార్యక్రమంలో మీరు ఏదైనా క్రికెటర్‌తో డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అనే ప్రశ్నకు స్పందించిన ఖుషీ, తాను ఏ క్రికెటర్‌తోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదని తెలిపింది. అయితే గతంలో సూర్య కుమార్ యాదవ్ తనకు తరచూ సందేశాలు పంపేవాడని చెప్పింది. ప్రస్తుతం తమ మధ్య ఎలాంటి సంబంధం లేదని, తనను ఎవరికైనా లింక్ చేసి మాట్లాడటం తనకు ఇష్టం లేదని ఆమె వ్యాఖ్యానించింది. ఈ మాటలు బయటకు రావడంతో ఇవి కేవలం పబ్లిసిటీ కోసం చేసిన వ్యాఖ్యలేనంటూ పలువురు విమర్శలు గుప్పించారు.నిఈ నేపథ్యంలో ఖుషీ మరోసారి స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదని స్పష్టంచేసింది. "మేం స్నేహితులం మాత్రమే. స్నేహితుల్లా మాట్లాడుకోవడం కూడా తప్పేనా? ఒకసారి అతడు ఓ మ్యాచ్ ఓడిపోయినప్పుడు నాకు బాధ వేసింది. అప్పుడు మాత్రమే మేము సందేశాలు చేసుకున్నాం. అంతకు మించి ఏమీ లేదు. అతడు నాకు మంచి స్నేహితుడే" అని ఖుషీ చెప్పింది.నిఇదిలా ఉండగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్న సూర్య ప్రస్తుతం ఫామ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. అతడు త్వరగా తన పాత రిథమ్‌ను అందుకొని జట్టును విజయపథంలో నడిపించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఖుషీ ముఖర్జీ తెలుగులో కొన్ని చిత్రాల్లో నటించడంతో పాటు పలు రియాల్టీ షోల్లో పాల్గొంది. తన బోల్డ్ లుక్స్, వివాదాస్పద వ్యాఖ్యలతో ఆమె తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

# విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగనున్న ముగ్గురు స్టార్‌లు..







**హైదరాబాద్** దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న విజయ్ హజారే ట్రోఫీ ఈసారి ప్రత్యేక ఆకర్షణగా మారింది. కేంద్ర కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ టోర్నీలు ఆడాలన్న బీసీసీఐ నిబంధనల నేపథ్యంలో ఇప్పటికే పలువురు సీనియర్ క్రికెటర్లు మైదానంలోకి దిగారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ తమ జట్ల తరఫున ఆడి అభిమానులను అలరించగా, ఇప్పుడు మరో ముగ్గురు స్టార్ ఆటగాళ్లు కూడా విజయ్ హజారేలో పాల్గొననున్నారని సమాచారం.నిటీమిండియా టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జనవరి తొలి వారంలో విజయ్ హజారే ట్రోఫీలో ఆడే అవకాశముందని క్రికెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఉండటంతో, ఆ సిరీస్‌కు ముందే వీరు దేశవాళీ మ్యాచులు ఆడనున్నారు.నిపంజాబ్ జట్టు తరఫున శుభ్‌మన్ గిల్ జనవరి 3న సిక్కింకు, జనవరి 6న గోవాతో జైపూర్ వేదికగా జరిగే మ్యాచ్‌ల్లో బరిలోకి దిగే అవకాశముంది. ఇప్పటికే పంజాబ్ జట్టు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించగా, ఈ మ్యాచ్‌ల అనంతరం గిల్ నేరుగా జాతీయ జట్టుతో కలవనున్నాడు.నిసౌరాష్ట్ర తరఫున రవీంద్ర జడేజా జనవరి 6న సర్వీసెస్‌తో, జనవరి 8న గుజరాత్‌తో జరిగే మ్యాచ్‌ల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. ఇప్పటివరకు సౌరాష్ట్ర జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒక్క విజయం మాత్రమే సాధించడంతో, జడేజా రాక జట్టుకు కీలకంగా మారనుంది.నిఇక కర్ణాటక జట్టు తరఫున కేఎల్ రాహుల్ జనవరి 3న త్రిపురతో, జనవరి 6న రాజస్థాన్‌తో జరిగే మ్యాచ్‌ల్లో ఆడే అవకాశముంది. అయితే దీనిపై కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ఇంకా అధికారిక ధృవీకరణ రాలేదు. కర్ణాటక జట్టు ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించి మంచి జోరులో ఉంది.నిఈ ముగ్గురు స్టార్‌ల రాకతో విజయ్ హజారే ట్రోఫీపై అభిమానుల ఆసక్తి మరింత పెరిగింది. జాతీయ జట్టుకు ముందు కీలకమైన ఈ దేశవాళీ మ్యాచ్‌లు ఆటగాళ్ల ఫామ్‌ను మరింత పదును పెట్టే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com